ఆదివారం, తెలంగాణ

14 సెప్టెంబర్ 2025

# నినాదం

తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం




## బాధిత కుటుంబాలకు ఆత్మీయభరోసా



**పాలేరు.సెప్టెంబర్.13. (నినాదం):** కూసుమంచిలో ప్రజల కష్టసుఖాల్లో భాగస్వామిగా నిలుస్తున్న మంత్రి,పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఇటీవల చనిపోయిన కుటుంబాలకు తన సొంత నిధుల నుంచి ఆర్థిక సహాయం ఈరోజు అందజేశారు.కూసుమంచి మండలంలో మరణించిన ప్రతి కుటుంబానికి రూ.10,000/- చొప్పున అందజేస్తూ,బాధలో ఉన్నవారికి ఆత్మీయ భరోసా ఇచ్చే బాధ్యత నాదే,అంటూ తన,మనసులోని,మమకారాన్ని వెలిబుచ్చారు.ఈ సహాయం మానవతా మన్నన,కు మారుపేరు గా నిలుస్తుందని స్థానికులు తెలిపారు.బాధిత కుటుంబాల సభ్యులు మంత్రివర్యుల మనసున్న మహారాజు అంటూ అభినందించారు.

### వైరా మహాలక్ష్మి అమ్మవారి దేవాలయంలో..

## నవరాత్రుల పోస్టర్ ఆవిష్కరణ



**వైరా, సెప్టెంబర్ 13 (నినాదం):** వైరా మున్సిపాలిటీ పరిధిలోని రెండో వార్డ్ లో శ్రీ మహాలక్ష్మి అమ్మవారి దేవాలయం హనుమాన్ బజార్ నందు శనివారం శ్రీదేవి శరణం నవరాత్రి మహోత్సవ ఆహ్వాన పత్రికను దేవాలయ చైర్మన్ వేముల శివకృష్ణ కమిటీ సభ్యులు విడుదల చేశారు. వారు మాట్లాడుతూ సోమవారం అనగా. 22 .9. 20 25 .నుండి దశమి గురువారం .2. 10 .20 25 వరకు వైరా పట్నంలోని హనుమాన్ బజార్ నందు.శ్రీ మహాలక్ష్మి అమ్మవారి దేవాలయం శ్రీదేవి నవరాత్రి ఉత్సవంలో ప్రత్యేక అలంకరణతో ఆలయ అభివృద్ధి కమిటీ వారు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించబడును.శ్రీదేవి శరణ నవరాత్రి మహోత్సవం రంగ రంగ వైభవంగా జరుగుతాయని వారు పేర్కొన్నారు. రోజు బతుకమ్మను అందంగా అలంకరించే వారికి ఆకర్షణమైన బహుమతులు అందజేస్తామని కమిటీ సభ్యులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు శ్రీ మహాలక్ష్మి అమ్మవారి దేవాలయం చైర్మన్ వేముల శివకృష్ణ, వేముల బాలయ్య.తారక ఆంజనేయులు, పల్లపు ఏడుకొండలు,ఓ శ్రీనివాసరావు,బండారు తిరుపతిరావు,తిరుపతి శీను,బత్తుల విజయ్,ఉప్పు రామకృష్ణ,వల్లపు కొండలు,దేవుళ్ళ రాము, వల్లపు గురప్ప,తిరుపతి రవి,దేవుళ్ళ గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

## మందార సత్యనారాయణ నివాసానికి విచ్చేసిన మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ



**కీసర, సెప్టెంబర్ 13, (నినాదం) :** కీసర మండలం, నాగారం మున్సిపల్, మందార సత్యనారాయణతన నివాసానికి (98)మర్యాదపూర్వకంగా మాజీ కేంద్ర సహాయ మంత్రి మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ రావడం జరిగింది. దేశం ఫస్ట్ పార్టీ నెక్స్ట్ కుటుంబం లాస్ట్ అనే సిద్ధాంతాన్ని అనుసరించిన సత్యనారాయణ, అంచలంచెలుగా ఎదుగుదూ ఉమ్మడి రంగారెడ్డి డిస్ట్రిక్ట్ రెండు పర్యాయాలు అధ్యక్షునిగా సికింద్రాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే కంటెస్టునిగా, జాతీయ కార్యవర్గ సభ్యునిగా భారతీయ జనతా పార్టీకి ఎనలేని సేవలందించి నీతి నిజాయితీ నిస్వార్థంగా తన చివరి దశలో కూడా పార్టీ కోసం అహర్నిశలు ఆకాంక్షిస్తూ జీవనం సాగిస్తున్నారు. తన ఆరోగ్యా బాగోగులు తెలుసుకునేందుకు తనని మర్యాదపూర్వకంగా కలుసుకోవడానికి తన నివాసానికి వచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు డాక్టర్ మల్లారెడ్డి, నాగారం మాజీ మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి, మాజీ జెడ్పిటిసి సురేష్, బిజెపి నాయకులు సింగిరెడ్డి వెంకట్ రెడ్డి, జిల్లాల తిరుమల్ రెడ్డి, నగరం మాజీ కౌన్సిలర్ బిజ్జ శ్రీనివాస్ గౌడ్, నాగరాజ్ యాదవ్, రామక్కపేట రవీందర్ రెడ్డి, నక్క కిషోర్ గౌడ్, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

## 20 లక్షల సెంట్రింగ్ డబ్బాలు దోపిడీ

**అల్వాల్, సెప్టెంబర్ 13 (నినాదం):** అల్వాల్ జిహెచ్ఎంసి సర్కిల్ పరిధిలో సెంట్రింగ్ కాంట్రాక్టర్లు వరుస దొంగతనాలతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సెంట్రింగ్ కాంట్రాక్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు జి.వై. కృష్ణ తెలిపారు.గత రెండు నెలలుగా వరుస దొంగతనాలు జరుగుతున్నాయి. ఇప్పటివరకు సుమారు రూ.20 లక్షల విలువ చేసే సెంట్రింగ్ డబ్బాలు దొంగతనాలకు గురయ్యాయి. ఇలాగే కొనసాగితే మాకు ఆత్మహత్య తప్ప మరో మార్గం ఉండదు ఆవేదన వ్యక్తం చేశారు.

### లక్ష్మి వెంకటేశ్వర స్వామికి..

## తోమాలతో అలంకరణ



**అల్వాల్, సెప్టెంబర్ 13 (నినాదం):** దేవాదాయ ధర్మాదాయశాఖ ఆధ్వర్యంలోని ఆనంద్ బాగ్ శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర ఆలయంలో ని శ్రీ భూ సమేత కొలువుదీరిన శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర నికి శనివారం సందర్భంగా వివిధ రకాల తోమాలలతో అపూర్వ అలంకరణ చేసిన ఆలయ ప్రధాన అర్చకులు ముదుంబై వెంకట రమణ చార్యులు. స్వామివారిని పెద్ద ఎత్తున భక్తులు దర్శించుకున్నారని ఆలయ కార్యనిర్వహణ అధికారి ఏబి రవీందర్ రెడ్డి, అన్నారు.

# చిర్రవూరి జీవితం ఆదర్శనీయం

- **సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు**



**ఖమ్మం, సెప్టెంబర్ 13(నినాదం):** ఖమ్మం మున్సిపల్ మాజీ చైర్మన్ చిర్రవూరి లక్ష్మినర్సయ్య జీవితం నేటి ప్రజా ప్రతినిధులకు ఆదర్శనీయం అని సిపిఎం పార్టీ ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు తెలిపారు. ఖమ్మం మున్సిపల్ మాజీ చైర్మన్ చిర్రవూరి లక్ష్మినర్సయ్య వర్ధంతి సందర్భంగా రైల్వే స్టేషన్ చిర్రవూరి లక్ష్మినర్సయ్య స్తూపం వద్ద 17 వ వర్ధంతి సభ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీ నిర్మాణంలో చిర్రవూరి లక్ష్మినర్సయ్య పాత్ర మరువలేనిది అని తెలిపారు. ధనిక కుటుంబంలో పుట్టి బుడుగు, బలహీన వర్గాల కోసం చివరి శ్వాస వరకు జీవించిన మహనీయుడు చిర్రవూరి లక్ష్మినర్సయ్య అని పేర్కొన్నారు. భగత్ సింగ్ ఉరి తీసిన సమయంలోనే దేశ స్వాతంత్ర్యం కోసం చిన్న వయసులోనే జైలు కు వెళ్లి శిక్ష అనుభవించారు అని పేర్కొన్నారు. జైల్ లో వుండి ఆనాడు ఖమ్మం టౌన్ లోని వార్డు మెంబర్ గా నామినేషన్ వేసి ఘన విజయం సాధించిన చరిత్ర ఆయనకు మాత్రమే దక్కింది అని కొనియాడారు. అనంతరం ఖమ్మం మున్సిపల్ చైర్మన్ గా 35 సంవత్సరాలు సుదీర్ఘంగా నీతి, నిజాయితీ గా ప్రజా పరిపాలన అందించిన ఘనత CPM పార్టీ చైర్మన్ చిర్రవూరి లక్ష్మినర్సయ్య కే దక్కుతుంది అని తెలిపారు. సీపీఎం పార్టీ ఖమ్మం జిల్లా కార్యదర్శి గా పార్టీ ని ఈ జిల్లాలో అభివృద్ధి పరచడంలో ఆయన పాత్ర ఎంతో కీలకం అని తెలిపారు . ఒకసారి ప్రజా ప్రతినిధి అయితే కోట్ల రూపాయలు సంపాదించి ఈ సమాజంలో 35 సంవత్సరాలు చైర్మన్ గా వుండి నిజాయితీగా పని చేసిన చిర్రవూరి లక్ష్మినర్సయ్య జీవితం నేటి ప్రజా ప్రతినిధులకు ఆదర్శనీయం అని తెలిపారు. నగరంలో మౌలిక సౌకర్యాలు ఏర్పాటు చేసి టౌన్ ప్రజలకు ఎటువంటి ఇబ్బందులూ రాకుండా ప్రజా పరిపాలన చేశారని తెలిపారు. ముందుచూపు తో ఆనాడే ఖమ్మంలో రహదారులు, డ్రైనేజీ లు, వీధిలైట్లు, ఇతర మౌలిక సదుపాయాల కల్పించారు అని తెలిపారు. నేడు ఆయన చేసిన అభివృద్ధి నేటికీ ఖమ్మం నగరంలో కనపడుతుంది అని తెలిపారు. 40 సంవత్సరాలు ముందే త్రాగు నీరు కోసం దానవాయి గూడెం ఫిల్టర్ బెడ్ ఆయన హయాంలో నిర్మాణం చేశారు అని నేటికీ దాని ద్వారానే ప్రజలకు తాగు నీరు అందుతుంది అని తెలిపారు. ఈరోజు ఖమ్మం అభివృద్ధి కి ఆనాటి %జూవీ% పార్టీ పరిపాలనా ప్రధాన కారణం అని తెలిపారు. రాబోయే కాలంలో చిర్రవూరి లక్ష్మినర్సయ్య ఆశయాలను ముందుకు తీసుకుని వెళ్తాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ కార్యదర్శి వై విక్రమ్, నాయకులు బొంతు రాంబాబు, యర్రా శ్రీనువాసురావు, మాదినేని రమేష్, %హీూ% జబ్బర్, దొంగల తిరుపతిరావు,నవీన్ రెడ్డి, మెరుగు సత్యనారాయణ, ఖయ్యాం, నాగులు మీరా, బోడపట్ల సుదర్శన్, ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## మార్క్సిజాన్ని భారతదేశానికి అన్వయించిన గొప్ప సిద్ధాంతకర్త కామ్రేడ్ సీతారాం ఏచూరి





- **వర్ధంతి సభలో ఖమ్మం డివిజన్ కార్యదర్శి విక్రం**

**ఖమ్మం, సెప్టెంబర్ 13(నినాదం):** మార్క్సిజాన్ని భారతదేశానికి అన్వయించి ముందుకు తీసుకు పోవడంలో సీతారాం ఏచూరి కి మించిన కమ్యూనిస్టు మరొకరు లేరని ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రం అన్నారు. శనివారం ఖానాపురం హవేలీ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి సభను మండల కార్యదర్శి దొంగల తిరుపతిరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ వర్ధంతి సభలో ముఖ్యఅతిథిగా విక్రం పాల్గొని మాట్లాడుతూ భారతదేశ నిర్దిష్ట పరిస్థితులను అంచనాగట్టి మతోన్మాద ప్రమాదాన్ని ముందుగానే పసిగట్టి ఒకవైపున మతోన్మాదంపై పోరాడుతూనే మరోవైపున పార్టీ సిద్ధాంతాన్ని కార్యక్రమాలకు అన్వయిస్తూ మార్క్సిస్ట్ పార్టీని ముందుకు నడిపించడంలో కామ్రేడ్ సీతారాం ఏచూరి సక్సెస్ అయ్యారని అన్నారు. భారతదేశంలో 2019లో రెండవసారి అధికారంలోకి వచ్చిన బిజెపి, ఆర్ఎస్ఎస్ ల మతోన్మాద ప్రమాదాన్ని అంచనాగట్టి దేశంలో ఉన్న లౌకిక పార్టీలను ఏకం చేసి మతోన్మాదానికి వ్యతిరేకంగా పార్లమెంటులోనూ పార్లమెంటు వెలుపల ఉద్యమాలు నిర్వహించి 2024 ఎన్నికల్లో బిజెపికి గట్టి ఎదురుదెబ్బ తగిలేలా ఇండియా కూటమిని ఏర్పాటు చేయటంలో సీతారాం ఏచూరి గొప్ప కృషి సల్పాడని అన్నారు. బిజెపి, ఆర్ఎస్ఎస్ ల మతోన్మాదాన్ని, అమెరికా సామ్రాజ్యవాదాన్ని ఎదుర్కొనే ఈ సమయంలో సీతారాం ఏచూరి లేని లోటు స్పష్టంగా కనబడుతుందని అన్నారు. పార్టీ నిర్మాణం విషయంలోనూ కామ్రేడ్ సీతారాం ఏచూరి కఠినమైన వైఖరితో ఉండేవాడని, ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాల్లో సోషలిజం ముందుకు పోతున్న తీరుతెన్నులను ఎప్పటికప్పుడు నిశితంగా గమనిస్తూ భారతదేశంలో కూడా సోషలిజం తీసుకురావాలని విప్లవ సైనికుడుగా పని చేశాడని అన్నారు. సీతారామ్ ఏచూరీ తెలుగు కుటుంబంలో పుట్టి ప్రపంచ ప్రఖ్యాత కమ్యూనిస్టుగా పేరు తెచ్చుకోవడం మనందరికీ గర్వకారణం అన్నారు. సీతారాం మెచూరి కి ఖమ్మం తో విడదీయరాని బంధం ఉందని, ఖమ్మంలో ఏ మీటింగ్ బహిరంగ సభ జరిగినా ఆయన వచ్చి తెలుగులోనే ప్రసంగించేవాడని, తెలుగులో మాట్లాడడం అంటే ఆయనకు ఎంతో అమితమైన ప్రేమ అని గుర్తు చేశారు. భవిష్యత్తులో మరిన్ని ఉద్యమాల ద్వారా సోషల్ లేదు సాధన కోసం పని చేయటమే ఆయనకు ఇచ్చే నివాళులు అని అన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు పిన్నింటి రమ్య డివిజన్ కమిటీ సభ్యులు గాలి వెంకటాద్రి పోతురాజు వెంకటి మండల నాయకులు జట్ల ఆనందరావు గాలి అంజయ్య తిప్పర్తి నరసింహారావు తోట నాగరాజు వంగూరి రమ, అమరబోయిన అంజని, పందుల నాగమణి, వడ్డేపల్లి నరేంద్ర, వేదగిరి మురహరి కర్ల వీరస్వామి మాచర్ల గోపాల్ సీనియర్ నాయకులు పెద్ది నాగయ్య, కందాల వికాస్ రెడ్డి నర్వనేని పురుషోత్తమరావు, తాత తిలక్నాథ్, కోరిన్నీ వెంకటేశ్వరరావు, మోటపోతుల వెంకటేశ్వర్లు, కుర్రి రవి, బొగ్గరపు పాపారావు, దంతాల కేశవులు శ్రీరామనేని అలివేలు, జెకె తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చిన హామీని ఒక్కరోజులో నెరవేర్చిన బీఆర్ఎస్ నాయకుడు

### వర్షాలకు కొట్టుకుపోయిన దారి పునరుద్ధరణ

### విగ్నేష్ గౌడ్‌ను సన్మానించిన గ్రామస్తులు







**చేవెళ్ళ సెప్టెంబర్ 13(నినాదం):** ఇటీవల కురిసిన వర్షాలకు చేవెళ్ల మండల రేగడి ఘనాపూర్ గ్రామ పరిధిలోని వడ్డెర బస్తీకి వెళ్లే దారి వర్షాలకు మట్టి కొట్టుకుపోయి బస్తీ వాసుల రాకపోకలు నిలిచిపోయాయి. ఈ సమస్యను,చేవెళ్ల న్యూస్ వేదికగా వివరించిన వెంటనే బీఆర్ఎస్ నాయకులు విగ్నేష్ గౌడ్ స్పందించి రేపు ఉదయం పనులు చేపడుతానని హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీ శనివారం పైపులు వేసి మట్టి పోయించి వడ్డెర బస్తీ ప్రజల ఇబ్బందులను తొలగించి రాకపోకలు సాగింప చేశారు. ఇచ్చిన మాట నిలబెట్టుకున్నందుకు గ్రామస్తులతో శభాష్ విగ్నేష్ గౌడ్ అంటూ అందరి సమక్షంలో శాలువతో సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ యువ నాయకులు విగ్నేష్ గౌడ్ మాట్లాడుతూ... సమాజ సేవలో తనవంతు భాగస్వామ్యం ఎల్లప్పుడూ ఉంటుందని, సంపాదించిన దాంట్లో కొంతైనా ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యంతో చిన్న చిన్న కార్యక్రమాలు చేస్తున్నానని తెలిపారు. రాజకీయాలకు అతీతంగా ప్రజా సేవలో ఉంటానని, ఘనాపూర్ గ్రామంలోని వడ్డెర బస్తీ వాసుల రాకపోకలు నిలిచిపోయి పడుతున్న ఇబ్బందులను తీర్చడం నాకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. మునుముందు కూడా సేవ కార్యక్రమాలు చేసేందుకు ముందుంటానని పేర్కొన్నారు.

**ఆలయ నిర్మాణానికి రూ. 51వేలు విరాళం..**

చేవెళ్ల మండల పరిధిలోని రేగడిగానాపూర్ గ్రామంలో నిర్మిస్తున్న మల్లికార్జున స్వామి ఆలయానికి గొల్లపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ యువ నాయకులు విగ్నేష్ గౌడ్ తన వంతుకు రూ.51వేలు విరాళం అందించారు. గ్రామస్తులు విగ్నేష్ గౌడ్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## స్కాలర్షిప్, ఫీజు రియింబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలి





**పాలేరు.సెప్టెంబర్.13.( నినాదం):** తిరుమల పాలెం మండలం జల్లేపల్లి గ్రామం స్థానిక షెడ్యూల్ కులముల అభివృద్ధి శాఖ,బాలుర వసతి గృహం ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు పోనుకూల సుధాకర్,పాలేరు డివిజన్ అధ్యక్షుడు గాదే వరుణ్ కుమార్ సందర్శించడం జరిగింది. పొనుకూల సుధాకర్ విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకోవడం జరిగింది. వసతి గృహములోని మౌలిక సదుపాయాలను పరిశీలించడం జరిగింది. విద్యార్థులు ఏపీజే అబ్దుల్ కలాం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో చదువుకోవాలని నిరంజన్ చోప్రా వంటి క్రీడాకారులను చూసి స్ఫూర్తి పొందాలని చదువుల్లో ఆటల్లో ముందుండాలని సమస్యలు నిరంతరం ఉంటాయని సమస్యలు చదువుకు అడ్డు కాదని విద్యార్థులందరూ చదువుల్లో ఆటల్లో ముందుండాలని చెప్పారు.వరుణ్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే పెండింగ్లో ఉన్న స్కాలర్ షిప్ ఫీజు రీయంబర్స్మెంట్ విడుదల చేయాలని నూతన జాతీయ విధానం విద్యా విధానం. 20-20ను రద్దు చేయాలని హాస్టల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు.వర్షాకాలం జ్వరాలు చర్మవాదులు సోకటానికి అవకాశం ఎక్కువ ఉంది అని విద్యార్థులందరూ పరిశుభ్రతను పాటించాలని అనారోగ్యానికి వెంటనే హాస్పటాలను సంప్రదించాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తిరుమల పాలెం మండల కమిటీ సభ్యులు రవి, భాను ప్రసాద్ పాల్గొనడం జరిగినది.

## లింక్డ్ఇన్‌పై యస్.బి.ఐ.టి.లో అవగాహన సదస్సు



**ఖమ్మం, సెప్టెంబర్ 13(నినాదం):** ఇంజనీరింగ్ మొదటి సంవత్సరం నుంచే విద్యార్థులు వ్యక్తిగత ప్రొఫైల్ ను కలిగి ఉండాలని యస్.బి.ఐ.టి. కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం కళాశాలలో ఐలెర్న్ శిక్షణా సంస్థ వారిచే నిర్వహించిన అవగాహనా సదస్సులో సంస్థ సి.ఒ.ఒ. శ్రీరామ్ విద్యార్థులనుద్దేశించి ప్రసంగిస్తూ ప్రతి విద్యార్థి లింక్డ్ ఇన్ పోర్ట్ ఫోలియో కలిగి ఉండాలని, పొందిన శిక్షణ సర్టిఫికెట్స్, చేసిన ప్రాజెక్ట్స్, సాధించిన ఇంటర్న్షిప్స్ వంటి వివరాలను అంతర్జాలంలో ఉంచాలని తద్వారా ఉద్యోగ సంస్థలకు తమ వివరాలు అందుబాటులో ఉండగలవని సూచించారు.లింక్డ్ఇన్, గిట్, గిట్ హబ్ వంటి సామాజిక మాధ్యమాలు విద్యార్థులు తప్పక కలిగి ఉండాలని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా? జి. ధాత్రి తెలిపారు. విద్యార్థులకు అకౌంట్ తయారి, ఉద్యోగ, ఇంటర్న్షిప్ అన్వేషణలపై లింక్డ్ ఇన్ ద్వారా విద్యార్థులకు శిక్షణ ఇప్పించినట్లు తెలిపారు. మొదటి సంవత్సర విద్యార్థులందరితో ప్రొఫైల్ ఖాతాలు తెరిపించి వారి వ్యక్తిగత వివరాలను ఎలా నమోదు చేయాలో ఈ శిక్షణా కార్యక్రమం ద్వారా అందించగలిగామని తెలిపారు.

ఇంటర్నెట్ ద్వారా ప్రపంచం ఓ కుగ్రామం లా మారిందని, ఎక్కడినుంచైనా ఎవరి నైనా సులువుగా తెలుసుకోగలమని కళాశాల ప్రిన్సిపల్ డా? జి. రాజ్ కుమార్ తెలిపారు. ఉద్యోగ సంస్థలు అభ్యర్థులను ఎంపికచేసే విషయంలో అంతర్జాలంలో అందుబాటులో ఉంచిన వివరాలను గమనిస్తారని కనుక విద్యార్థులు తమ సర్టిఫికెట్స్, ఇంటర్న్షిప్, ప్రాజెక్ట్స్ ఎప్పటికపుడు ఇంటర్నెట్లో అందుబాటులో ఉంచాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో ఐలెర్న్ సంస్థ సి.ఒ.ఒ. శ్రీరామ్, హెచ్. ఆర్. మేనేజర్ జె. రేణురామన్, బి.డి.యమ్. యస్.కె. మన్సూర్, కళాశాల ఇన్నోవేషన్ సెల్ హెడ్ డా? మురళిమోహన్, కోఆర్డినేటర్ పి. అశ్విని, అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా? ఎ.వి.వి. శివ ప్రసాద్, డా? జె. రవీంద్రబాబు, టి.పి.ఒ. యన్. సవిత, కోఆర్డినేటర్ జి. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## రేపటి నుండి ఉన్నత విద్యాసంస్థల నిరసన కార్యక్రమాలు



**ఖమ్మం, సెప్టెంబర్ 13(నినాదం):** డిగ్రీ, పిజి, ఫార్మసి, బి.ఈడి, యం.బి.ఎ., యం.సి.ఎ., ఇంజనీరింగ్ విద్యాసంస్థల రాష్ట్ర ఐక్య కార్యచరణ కమిటీ పిలుపు మేరకు స్థానిక యస్.బి.ఐ.టి. అటానమస్ కళాశాలలో జిల్లా ఇంజనీరింగ్ విద్యా సంస్థల యాజమాన్యాల అధ్యక్షుడు చలసాని సాంభశివరావు అధ్యక్షతన ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన విద్యాసంస్థల యాజమాన్యాలు మరియు విద్యార్థి సంఘాల ప్రతినిధులతో శనివారం సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఫీజు రీయింబుర్స్ మెంట్ సమస్య అనేది విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు సంబంధించినదని యాజమాన్యాలకు సంబంధించినది కాదని, ప్రభుత్వ నిర్ణయాల వల్ల కళాశాలను నడపటం కష్టతరంగా మారిందని తెలిపారు. అట్టడుగు బలహీన వర్గాలతో పాటు ఆర్థికంగా వెనుకబడిన ఒపెన్ కేటగిరీ విద్యార్థులకు కూడ ఉపయోగపడి వారి జీవితాలను ఉన్నత స్థాయికి తీసుకొనివెళ్ళడంలో కీలకంగా ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ స్కీమ్ గత 3 సంవత్సరాలుగా ప్రభుత్వ నిర్లక్ష వైఖరి తో కళాశాల యాజమాన్యాలు ఆర్థికంగా చితికిపోయి నాణ్యమైన విద్యను అందించటం క్లిష్టతరంగా మారిందని తెలిపారు. ఈ సందర్భంగా చేపట్టే నిరసన కార్యక్రమాలలో భాగంగా సోమవారం రోజు మధ్యహ్నం ఖమ్మం లోని అన్ని విద్యాసంస్థల విద్యార్థులను విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ సెంటర్లో గల అంభేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని అదే విధంగా మంగళవారం ధర్నాచౌక్ నందు యాజమాన్య సంఘాలు మరియు అధ్యాపకులు నిరాహార దీక్షను చేపట్టి తదుపరి కార్యక్రమాన్ని ఆ రోజు ప్రకటిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యస్.బి.ఐ.టి. కృష్ణ, విజయ కాలేజి ఉషాకిరణ్, శ్రీ చైతన్య శ్రీధర్, ప్రియదర్శిని నవీన్, మ్యాక్స్ కాలేజి సత్యనారాయణ, డిగ్రీ కళాశాలల భాద్యులు ప్రభాకర్ రెడ్డి మరియు ఇతర విద్యాసంస్థల యాజమాన్యాలు పాల్గొన్నారు.

# నినాదం

## తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం

ఆదివారం 23 సెప్టెంబర్ 2025


## ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా చెక్కు అందజేత



వైరా సెప్టెంబర్ 13 (నినాదం) వైరా మున్సిపాలిటీ పరిధిలోని స్థానిక బీసీ కాలనీ కి చెందిన మర్శకట్ల వెంకటేశ్వర్లు అనే వ్యక్తి సమీపంలో ఉన్న స్టేట్ బ్యాంకు సోమవారం శాఖ నందు అకౌంట్ కలిగి ఉన్నాడు. ఏప్రిల్ లో అకాల మరణం చెందడం జరిగింది. ఆయనకు ప్రధాన మంత్రి జీవన జ్యోతి భీమ 436 కట్టి ఉండటం వల్ల ఆయనకు 2లక్షల నగదు చెక్కు ను నామిని గా ఉన్న కొడుకు సుమన్ కి ఇవ్వటం జరిగింది. ఈవిధముగా ప్రతి వక్కరు ప్రధాన మంత్రి పథకాలను సభ్యులుగా చేరి పథకలవల్ల ప్రయోజనాలు పొందాలని స్థానిక బ్యాంకు మేనేజర్ వేణు తెలిపారు. కార్యక్రమం లో ప్రముఖ న్యాయవాది భరత్.మరియు బ్యాంకు మిత్ర రమేష్ వెంకటి స్నేహ పాల్గొన్నారు.

## మాదిగలు ఉపాధి, రాజకీయ రంగాలలో ఎదగాలి

### -ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి దేవని సతీష్ మాదిగ



సిద్దిపేట ప్రతినిధి(నినాదం): రాష్ట్రంలో ఉపాధి, రాజకీయ రంగాలలో మాదిగలను రేవంత్ సర్కార్ ఆదుకోవాలనీ ఎమ్మార్పీ ఎస్ వ్యవస్థాపక ప్రధాన కార్య దర్శి దేవని సతీష్ మాదిగ అన్నారు. ఎమ్మార్పీఎస్ ఉద్య మం మాదిగల అభివృద్ధి కొరకు మాత్రమే పనిచేస్తుందన్నారు. శనివారం సిద్దిపేట జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. గ్రూప్ 1 బుడుగ జంగాల కార్పొరేషన్, గ్రూప్ 2 మాదిగ కార్పొరేషన్, గ్రూప్ 3 మాల కార్పొరేషన్ చైర్మన్, సభ్యుల పదవులు, ఎస్సీ వర్గీకరణ ప్రకారం నియమించాలన్నారు. ఎస్సీ వర్గీకరణ చేసిన కాంగ్రెస్ పార్టీకి మాదిగలు అండగా ఉండాలని ఎమ్మార్పీఎస్ నాయకులు తీర్మానించారు. ఎస్సీ రిజర్వేషన్ ను 15 శాతం రిజర్వేషన్ నుంచి 18 % వరకు పెంచాలనీ , %ూఎ% లోని 59 కులాల జాయింట్ యాక్షన్ కమిటీని ఏర్పాటు చేయాలని ఇ సమావేశంలో తీర్మానం చేశారు. మాదిగలు ఉద్యమాలతొ ఇతరకులాలకు ఊడిగం చేయమని విజ్ఞప్తి చేశారు. మాదిగలు మాదిగల అభివృద్ధి కొరకే ఎమ్మార్పీఎస్ పనిచేస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు అలారం రత్నయ, మెదక్ జిల్లా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు, పెద్దమాతరి బాబు మాదిగ, బొందని రాజమల్లు మాదిగ, రోమాల బాబు, బాకురి అశోక్, ఎర్ర మహేందర్, ప్రభు, తదితరులు పాల్గొన్నారు.

## చేవెళ్ల మండల వడ్డెర సంఘం అధ్యక్షుడిగా దండుగుల లింగం ఎన్నిక



చేవెళ్ల,సెప్టెంబర్ 13 (నినాదం): హైదరాబాద్ అత్తాపూర్‌లో జాతీయ వడ్డెర సంఘం ఆధ్వర్యంలో శనివారం జరిగిన సమావేశంలో చేవెళ్ల మండల వడ్డెర సంఘం అధ్యక్షునిగా దండుగుల (వడ్డే) లింగం ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు. దేరంగుల శివకుమార్ ప్రధాన కార్యదర్శిగా, దండుగుల మల్లేష్ కార్యదర్శిగా, ఇడగొట్టి లక్ష్మణ్ సంయుక్త కార్యదర్శిగా, దేరంగుల కుమార్ కోశాధికారిగా నియమితులయ్యారు.సమాజ ఐక్యత కోసం అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని నేతలు పిలుపునిచ్చారు.

## కూన వెంకటేష్ గౌడ్ ప్రథమ వర్ధంతి



కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 13 (నినాదం): తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కూన వెంకటేష్ గౌడ్ ప్రథమ వర్ధంతి కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారంలోని ఆయన నివాసంలో కుటుంబ సభ్యులు ఆత్మీయుల మధ్య నిర్వహించారు. ఈ సందర్భంగా 124 అల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ హాజరై కూన వెంకటేష్ గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. కూన వెంకటేష్ గౌడ్ కుటుంబ సభ్యులను పరామర్శించి కుటుంబ సభ్యులకు ధైర్యాన్ని చెప్పారు.

## కీసర పోలీసుస్టేషన్ పరిధిలో రోడ్డు ప్రమాదం

### -సాఫ్ట్ వేర్ ఉద్యోగి గౌరవ్ మృతి




కీసర, సెప్టెంబర్ 13, (నినాదం) మేడ్చల్ జిల్లా, కీసర పోలీస్ స్టేషన్ పరిధి తిమ్మాయిపల్లిలో భారీ రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం, లారీ కారు ఎదురెదురుగా ఢీకొన్నా యాని, ఈ ప్రమాదంలో కారులోని కాప్రా మండలం ఎల్లారెడ్డి గూడ వాసిఅయిన సాఫ్ట్వేర్ ఉద్యోగి గౌరవ్ 32 సం, తీవ్ర గాయాలపాలు కావడంతో 108 అంబులెన్స్లో సికింద్రాబాద్ గాంధీ హాస్పిటల్ కి తరలించారు. అతడు చికిత్స పొందుతూ మృతిచెందాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఎన్నికలవేళ ముంచుకొస్తున్న మంచితనం

-ఆప్యాయంగా పలకరింపులతో ఆశ్చర్యపోతున్న ఓటర్లు..

-ఓటర్లను మచ్చిక చేసేందుకు నాయకుల ప్రయత్నాలు



కోదాడ, సెప్టెంబర్ 13 (నినాదం): : అక్క బాగున్నావా! మామ ఎలా ఉన్నావ్! బాబాయ్ మీవోడు హైదరాబాదు నుంచి ఎప్పుడొచ్చాడు ..! తాత ఆరోగ్యం బాగుంటుందా! ఏదైనా సమస్యలు ఉంటే నాకు చెప్పు...ఇలా రక రకాల పలకరింపులుతో పల్లెల్లో పులకరిస్తున్నాయి. మండలంలోని పల్లెల్లో స్థానిక సంస్థల ఎన్నికల సందడి కనిపిస్తోంది. ఈ యెడు అంత మాట్లాడని వారు, వరుసలు కలుపుతూ పలకరిస్తుండడం తో ప్రజలు ఉబ్బితబ్బి పోతున్నారు.. కొందరు ఇదేంరా బాబు ఎన్నడూ లేని వీడు వరుసలు కలపుతున్నాడని లోలోపల గునుగుతున్నారు.. ఓటర్లకు దగ్గర అయ్యేందుకు వివిధ పార్టీల నాయకులు వరుసలు కలుపుకొని జనాలను మచ్చిక చేసుకునే ప్రయత్నం చేస్తున్నారు. కాగా కొందరు మీరు జిమ్మిక్కులు మాకు తెలుసులే అని అంటున్నారు. కొందరు పార్టీతో పనిలేకుండా ఓటర్లను పలకరిస్తూ.. తాను వచ్చే ఎన్నికల్లో పోటీస్తున్నానని ప్రకటించు కుంటున్నాడు. ఆర్థికంగాబలంగా ఉన్న వారంతా యువత, ఆయా కుల సంఘాల పెద్దలను మచ్చిక చేసుకుంటున్నారు. మరి కొంత మంది పలుకుబడి ఉన్న వ్యక్తులను తమవైపు తిప్పుకుంటున్నారు. కులాల వారీగా సమీకరణాలను అంచనా వేసుకుంటున్నారు.

**రిజర్వేషన్ల పైనే తీవ్ర చర్చ...!**

స్థానిక సంస్థల సమరం త్వరలోనే ఉంటుందన్న సమాచారంతో ఆశావహుల్లో ఆందోళన మొద లవుతోంది. ప్రతి నలుగురిలో ముగ్గురు ఎన్ని కల గురించే లెక్కలేసుకుంటున్నారు. సాయంత్రం వేళ గ్రామాల్లో ప్రధానంగా రిజర్వేషన్లపై తీవ్రంగా చర్చ జరుగుతోంది. ఇన్నిరోజులు తమకు అనుకూలమైన రిజర్వేషన్లే వస్తాయని ఆశావహులు నగదు ఖర్చు చేశారు. గ్రామాల్లో శుభానికి, అశుభానికి ముందుండి కార్యక్రమాలు నడిపించారు. ఎక్కువ ఫోకస్ అయ్యే కార్యక్రమాలలో పాల్గొంటూ ఆర్థికసాయం అందించారు. చావు, పుట్టుక కార్యక్రమం ఏదైనా, పిలవని కార్యాలకు సైతం వెళ్లి జేబు ఖాళీ చేసుకున్నారు. కొత్త రిజర్వేషన్లు నేటికీ అందుబాటులో లేకపో వడం, ఎన్నికలపై స్పష్టమైన వైఖరి ప్రభుత్వం విడుదల చేయకపోవడంతో ఆశావహుల్లో ఉత్కంఠ నెలకొంది. అనుకూలమైన రిజర్వే షన్లు రాకపోతే గ్రామంలో తిరగలేమనే భావనతో సామాజిక కార్యక్రమాలను చాలా వరకు తగ్గించారు. ఖర్చు విషయంలో ఆచితూచి వ్యవహరిస్తున్నారు. రిజర్వేషన్లు అనుకూలంగా వచ్చిన తరవాత పెద్ద మొత్తంలో ఖర్చు చేయాలని భావిస్తున్నారు. అయితే అప్పటి వరకు జనంలో ఉండి మెప్పు పొందేందుకు పాచికలకు పదును పెడుతున్నారు. అనంతగిరి మండలంలోని ఓ గ్రామానికి చెందిన బిసి వర్గానికి చెందిన నాయకుడు ఒకరు స్థానిక ఎన్నికలలో సర్పంచిగా పోటీ చేసేందుకు సన్నద్ధమయ్యాడు. గత సంవత్సరం నుండి ఖర్చు చేస్తూ స్థానికంగా ఉన్న యువతను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నాడు. ఆ క్రమంలోనే ఇటీవల వినాయక చవితి పండుగను పురస్కరించుకొని విగ్రహాలు ఇప్పించాడు. ఇప్పటికే చాలా వరకు ఖర్చు పెట్టుకుని ఉన్నాడు. గ్రామంలో ఏ చిన్న కార్యక్రమం జరిగిన ముందుండి నడిపిస్తున్నాడు. తప్పనిసరిగా బీసీ 42 శాతం రిజర్వేషన్లు అవకాశం వస్తుందని సదరు బీసీ నాయకుడు వేయికళ్లతో ఎదురుచూస్తున్నాడు...కోదాడ నియోజకవర్గంలోని ఓ గ్రామానికి చెందిన నాయకుడు స్థానిక సమరానికి సన్నద్ధం అవుతున్నాడు. రెండేళ్ల నుంచి సామాజిక సేవలు చేస్తూ ప్రజల మద్దతు కూడగడుతున్నాడు. పోటీ చేసేందుకు ఏడు నెలల క్రితమే ఎకరం పొలాన్ని రూ.32 లక్ష లకు విక్రయించి నగదు సమకూర్చుకున్నాడు. ఇంతటితో ఆగకుండా మరో అరె కరం అమ్మేందుకూ సిద్ధమయ్యాడు. ఇలా రూ.5 లక్షల వరకు ఖర్చు చేశాడు. నేటికీ రిజ ర్వేషన్లపై స్పష్టత లేకపోవడంతో అతడిలో తీవ్ర ఉత్కంఠ నెలకొంది.

## అక్రమ పశువుల రవాణాను అడ్డుకున్న పోలీసులు



మునుగోడు సెప్టెంబర్ 13 (నినాదం) మునుగోడు నియోజకవర్గ యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం శనివారం ఉదయం 5గంటలకు ఆందోల్ మైసమ్మ గుడి వద్ద వాహనాలు తనకి చేస్తుండగా డీసీఎం నెంబర్ టీఎస్11 యు డి5600 గల దానిని చెక్ చేయగా అందులో ఎద్దులు 19, ఆవులు 35 కలవు మొత్తం 54 పశువులు ఉన్నాయి. అట్టి పశువులను రాజమండ్రి సంతలో కొనుగోలు చేసి బహుదూర్ పూర్ హైదరాబాద్ కు తరలిస్తుండగా, పట్టుకోవడం జరిగింది. వాహనం డ్రైవర్ పేరు నేనవత్ భాస్కర్ మేడిగడ్డ తండా ఆమనగల్ కు చెందినవాడిగా గుర్తించారు. అలాగే ఓనర్ నేనవత్ నరేందర్, సింగరేణి కాలనీ సైదాబాద్ హైదరాబాద్ కు చెందినవాడిగా గుర్తించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు పోలీసులు తెలిపారు.

## యూరియా కొరత తీర్చకుంటే ఆందోళన ఉదృతం



వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 13 (నినాదం) వనపర్తి జిల్లాలో యూరియా కొరత తీర్చకుంటే సిపిఐ ఆధ్వర్యంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని సిపిఐ వనపర్తి నియోజకవర్గ కార్యదర్శి జె.రమేష్ హెచ్చరించారు.శనివారం వనపర్తి జిల్లా కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రం రాష్ట్రానికి కేటాయించిన యూరియా సకాలంలో విడుదల చేయకపోవటమే కారణమని, కానీ కాంగ్రెస్, బిజెపి ఆధిపత్య పోరుతో రైతులు నష్టపోతారని గుర్తు చేశారు. రాష్ట్రానికి కేటాయించిన యూరియా మొత్తాన్ని వెంటనే విడుదల చేయాలన్నారు.జిల్లాలోని పానగల్, ఆత్మకూరు, గోపాల్ పేట, ఘణపురం మండలాల్లో రైతులు రోడ్డెక్కారని, పిఎసిఎస్ లు, ప్రైవేట్ షాపుల వద్ద రైతులు క్యూలు కడుతూనే ఉన్నారని ఆయన గుర్తు చేశారు.సకాలంలో యూరియా వేయకపోతే పైరు పెరగక దిగుబడి రాదని రైతులు ఆందోళన చెందుతున్నారని, తగినంత యూరియా రైతులకు అందించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందన్నారు.వరి పైరుకు అవసరానికి మించి యూరియా వాడుతున్నారని ప్రభుత్వం ప్రచారం చేస్తుందని, రైతులకు ప్రభుత్వం అవగాహన మాత్రం కల్పించడం లేదని, తగినంత మోతాదు వాడేట్లుగా చైతన్యం చేయాలన్నారు.వెంటనే ప్రభుత్వాలు యూరియా సమస్యను పరిష్కరించాలని, లేదంటే సిపిఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు శ్రీరామ్, సి.ఎన్ శెట్టి, వంశీ, శివ పాల్గొన్నారు

## సాయుధ పోరాట వారోత్సవాలను విజయవంతం చేయాలి



వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 13 (నినాదం) వనపర్తి జిల్లాలో సిపిఐ ఆధ్వర్యంలో ఈ నెల17 వరకు నిర్వహిస్తున్న తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలను విజయవంతం చేయాలని సిపిఐ నేతలు పిలుపునిచ్చారు. ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కే.శ్రీరామ్, వనపర్తి పట్టణ కార్యదర్శి జె.రమేష్ లు శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు.భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం నిజాం నిరంకుశ పాలన నుంచి విముక్తి కోసం సిపిఐ ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం సాగిందన్నారు. గ్రామాల్లో ప్రజలను పీడిస్తున్న నిజాం తాబేదారులైన దొరలను తరిమికొట్టి 3000 గ్రామాలను విముక్తి చేసి ఎర్రజెండాలు పాతారన్నారు.10 లక్షలు ఎకరాల భూమిని పేదలకు పంచారని,ఈ పోరాటంలో దొడ్డి కొమరయ్య తోసహా 4,500 మంది అమరులయ్యారని, నాటి పోరాటానికి సిపిఐ అగ్ర నేతలు రావి నారాయణరెడ్డి, మగ్దుం మైనుద్దీన్, బద్దం ఎల్లారెడ్డి తదితరులు నాయకత్వం వహించారన్నారు. సాయుధ రైతాంగ పోరాటానికి కమ్యూనిస్టులు మాత్రమే వారసులని, కానీ బిజెపి దాన్ని హిందూ ముస్లిం పోరాటంగా వక్రీకరించే కుట్ర చేస్తోందని, నాటి పోరాటంలో వారి పాత్ర ఏమీ లేదని ప్రజలకు వివరించి తిప్పి కొట్టాలన్నారు.బిజెపి అబద్దాలను ప్రజల్లో తీసుకువెళ్లేందుకు, నాటి పోరాట స్ఫూర్తిని ప్రజల్లో నింపేందుకువనపర్తి జిల్లాలో ఈనెల 17 వరకు తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలను జరపాలని సిపిఐ నిర్ణయించిందన్నారు. గ్రామాలకు వెళ్లి నాటి పోరాటా స్ఫూర్తిని ప్రజల్లో రగిలించేందుకు వస్తున్నామని, ప్రజలు పార్టీ కార్యకర్తలు, సానుభూతిపరులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సీఎన్ శెట్టి, ఏఐఎస్ఎఫ్ డివిజన్ కార్యదర్శి వంశీ, శివ ఉన్నారు.

## ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో దుర్గాదేవి ఉత్సవ కమిటీ





భీమదేవరపల్లి సెప్టెంబర్ 13 (నినాదం):హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూరులో దుర్గాదేవి ఉత్సవ కమిటీని శనివారం ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా మాడుగుల రమేష్, ఎల్తూరి ప్రభాకర్, మాడుగుల ఈశ్వరయ్య, బొల్లంపల్లి రమేష్, మాడుగుల అశోక్, అధ్యక్షునిగా మాడుగుల నరేందర్, ఉపాధ్యక్షునిగా బోయిని శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శులు దాట్ల రాజు, తలపాక శ్రీనివాస్, కోశాధికారి బొల్లంపల్లి రాజమౌళి, స్టేజి ఇన్చార్జి మాడుగుల మంకయలను ఎన్నుకున్నారు.


## వికలాంగులకు పింఛన్లు పెంచం

### ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కేసారపు నరేష్ మాదిగ.



మల్హర్ సెప్టెంబర్ 13 (నినాదం): జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్ మండలం కేంద్ర తాడిచెర్ల ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు వృద్ధులు వితంతులకు గీత చేనేత బీడీ కార్మికులకు 2000 నుండి 4000 వరకు వికలాంగులకు 4000 నుండి 6,000 వరకు పింఛన్లు పెంచాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 15వ తారీఖున మల్హర్ రావు మండల కేంద్రమైన తాడిచెర్ల లో ఎమ్మార్వో ఆఫీస్ ముట్టడించే కార్యక్రమాన్ని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కేసారపు నరేష్ మాదిగ ఆధ్వర్యంలో మండలంలో ఉన్న అన్ని గ్రామాల నుండి పెద్ద సంఖ్యలో వృద్ధులు వితంతువులు గీత చేనేత బీడీ కార్మికులు వికలాంగులు వచ్చి విజయవంతం చేయవలసిందిగా కోరుతున్నాం.

## చల్ల యాదగిరి చిత్రపటానికి నివాళులర్పించిన నాయకులు



నల్లబెల్లి, సెప్టెంబర్ 13(నినాదం): వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలోని గుండ్లపహాడ్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ గ్రామ పార్టీ నాయకుడు, పాక్స్ డైరెక్టర్ చల్ల యాదగిరి గత సంవత్సరం మరణించారు. ఈ సందర్భంగా ఆయన సంవత్సరికం కార్యక్రమం ఈ రోజు గ్రామంలో నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు డాక్టర్ భానోతు సారంగపాణి, మాజీ ఎంపీపీ కక్కెర్ల శ్రీనివాస్ గౌడ్, గ్రామ ఆర్ఎస్ఎస్ మాజీ కోఆర్డినేటర్ కొండోజు వెంకన్న, మాజీ ఎంపిటిసి సపావత్ దేవ్ నాయక్, మూడు చెక్కలపల్లి గ్రామ పార్టీ అధ్యక్షుడు మూడు మంజీలాల్, పార్టీ ఉపాధ్యక్షుడు బోడ సురేష్, సోషల్ మీడియా ఇన్‌చార్జి బానోతు సాయిలు నారక్క పేట గ్రామానికి చెందిన దిడ్డి రాజు మరియు ఇతర గ్రామ పార్టీ నాయకులు చల్ల యాదగిరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.తరువాత ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పి, పార్టీ తరపున అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

## ఏకే విశ్వనాథరెడ్డి జూనియర్ కళాశాలలో ఫ్రెషర్స్ డే



భీమదేవరపల్లి సెప్టెంబర్ 13 (నినాదం): హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్ లోగల ఏకే విశ్వనాథరెడ్డి జూనియర్ కళాశాలలో శనివారం రోజు ఫ్రెషర్స్ డే జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న రిటైర్డ్ టీచర్, మోటివేషనల్ స్పీకర్, సుమిత్ర దేవి మాట్లాడుతూ, మనిషి జీవితం ఒక ప్రవాహం లాంటిది, కష్టం విలువ తెలుసుకొని మానవ సంబంధాలను రక్షించుకొంటు, మనిషి తన విలువ ఏంటి అని ఎప్పటికప్పుడు ప్రశ్నించుకుంటూ జీవితంలో ముందుకు సాగాలని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు.రిటైర్డ్ ప్రొఫెసర్ నాగేశ్వర్ రెడ్డి, ప్రతాపరెడ్డి, కళాశాల సెక్రటరీ డాక్టర్ ఏ సుదర్శన్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ బి శ్రీకాంత్, అధ్యాపకులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థులకు స్కాలర్షిప్ పంపిణీ

కోదాడ, సెప్టెంబర్ 13(నినాదం): కోదాడ ఆర్యవైశ్య అఫీషియల్స్, ప్రొఫెషనల్స్ అసోసియేషన్ అవోపా ఆధ్వర్యంలో ఆదివారం పేద ఆర్యవైశ్య విద్యార్థులకు స్కాలర్షిప్ల పంపిణీ నిర్వహించనున్నట్లు పట్టణ అవోపా అధ్యక్షుడు ఇమ్మడి రమేష్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆవోపా 21వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని పేద వైశ్య విద్యార్థులకు మెరిట్ స్కాలర్షిప్లను, పేద ఆర్యవైశ్య వృద్ధ మహిళలకు పెన్షన్లను అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. మహిళలకు వివిధ పోటీలను, విద్యార్థులకు క్విజ్, వ్యాసరచన, చిత్రలేఖన పోటీలను నిర్వహించనున్నట్లు తెలిపారు.